# పట్టణాభివృద్ధికి అవిశ్రాంతంగా
# కృషి చేస్తా

❑ వారం వ్యవధిలోనే రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
❑ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




**కొత్తగూడెం జనవరి 20 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం పట్టణ సమగ్రాభివృద్ధికి, ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని పది వార్డుల్లో రూ.4.42కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న 31 అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో అయన మాట్లాడారు. ఈ నెల 26న మున్సిపల్ పాలకవర్గం పాలనాకాలం ముగుస్తుండటంతో వారి సేవలకు గుర్తింపు తెచ్చేందుకు ముమ్మరంగా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నామని, వారం రోజుల వ్యవధిలోనే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రైన్లు, వార్డు ప్రధాన రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, ఎంపవర్మెంట్ సెంటర్లు, కమ్యూనిటీ హాళ్లు నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు, ప్రధాన రహదారిలో పార్కింగ్ స్థలాల, సెంట్రల్ లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాటపై చర్యలు చేపట్టామని, త్వరలో నగరంగా ఆవిష్కరించబడుతున్న కొత్తగూడెంను అభివృద్ధి, సౌకర్యాల కల్పనలో ప్రధాన నగరాల సరసన చేరుస్తామన్నారు. శంకుస్థాపన పూర్తయిన అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టేందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఎలాంటి అవినీతి జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, అనిల్, పరమేష్ యాదవ్, లక్ష్మణ్, నేరెళ్ల సమైక్య, కోలాపూరి ధర్మరాజు, కె సుజాత, భీమా శ్రీవల్లి, బండి నర్సింహారావు, దుర్గ, భూక్యా శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, జి వీరాస్వామి, కందుల భాస్కర్, మునిగడప వెంకటేశ్వర్ రావు, పిడుగు శ్రీనివాస్, ముడెత్తుల శ్రీనివాస్, విజయ్, పద్మ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, యూసుఫ్, ఫహీమ్, సుధాకర్, జహీర్, వుల్లోజు వెంకట్, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.


నవభూమి
జిల్లా అనుబంధం
21 జనవరి,2025 మంగళవారం పేజీలు:8
www.epaper.navabhoomi.in




# మార్చి నుంచి నైని బ్లాక్ నుంచి
# బొగ్గు ఉత్పత్తి చేస్తాం

❑ ఒరిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




**కొత్తగూడెం జనవరి 20 నవభూమి ప్రతినిధి:** నైని బొగ్గు గనుల ద్వారా ఈ సంవత్సరం మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఒరిస్సా రాష్ట్రంలోని కోణార్క్ లో జరుగుతున్న మూడవ జాతీయ మైనింగ్ మంత్రుల సదస్సు సందర్భంగా ఒరిస్సా రాష్ట్ర సీఎం మోహన్ చరణ్ మాంజీ తో డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఓ లేఖను ఆయనకు అందజేశారు. ఒరిస్సా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో నైని బొగ్గు గనిని స్థాపించేందుకు ఒడిస్సా సీఎం కార్యాలయం నుంచి అద్భుతమైన మద్దతు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ప్రగాఢ కృతజ్ఞత తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలో పేర్కొన్నారు. గత సంవత్సరం జూలై 24న మీతో జరిగిన సమావేశాన్ని ఎప్పటికీ మర్చిపోలేను, ఆ చర్చలు ఫలవంతం అయ్యాయని తెలిపారు. నైని క్యాప్టివ్ బ్లాక్ అయినందున బొగ్గు గని నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ లోని 800 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు సరఫరా చేయాలి. జైపూర్ విద్యుత్ ప్లాంట్ నైనీ గని నుంచి దాదాపు 1000 కిలోమీటర్ల దూరంలో ఉంది, లాజిస్టిక్స్ లో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి ఒడిశాలోని నైనా బొగ్గు గని సమీపంలో పిట్ హెడ్ ఓవర్ ప్లాంట్ గా 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తోంది, దీని ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు, ఉత్పత్తి అయిన బొగ్గు లాభదాయకంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నామని ఒరిస్సా సీఎంకు అందించిన లేఖలో తెలిపారు. 20వ (ఎలక్ట్రికల్ పవర్ సర్వే) నివేదిక ప్రకారం రాబోయే మూడు దశాబ్దాల పాటు థర్మల్ విద్యుత్కు భారీ డిమాండ్ ఉంటుంది. 1.5.2024 న ఎం ఓ సి కార్యదర్శి రాసిన లేక ద్వారా గనులకు దగ్గరగా కొత్త థర్మల్ విద్యుత్ ప్లాంట్లను స్థాపించాల్సిన అవసరం ఉంది. రవాణా ఖర్చును తగ్గించడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాల నేపథ్యంలో గని నుంచి విద్యుత్తు ఉత్పత్తి లాభదాయకంగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. సింగరేణి అధికారుల బృందం, ఒడిస్సా అధికారుల బృందంతో జరిగిన చర్చల్లో భాగంగా జరపాద/తుకుడ%ఒ% హండప్ప, బని నాలిని సైట్లు రెండు రాష్ట్రాలకు చాలా ప్రయోజనకరమైనవి, ఇవి ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు సానుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధిని అందిస్తాయని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని నైని బొగ్గు గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి తగిన భూమిని కేటాయించేందుకు, ఏర్పాట్లచేసేందుకుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు.

# గ్రామసభలను విజయవంతంగా
# నిర్వహించాలి

❑ కలెక్టర్ జితేష్ వి.పాటిల్

3




**కొత్తగూడెం జనవరి 20 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుంచి అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా రేపటినుండి నుండి 24 వరకు నిర్వహించు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులతో గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామసభల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటినుండి నిర్వహించు గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణ ఈ వార్డులో ఏ రోజు గ్రామ సభలో నిర్వహించేది ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు టెంట్లు, మైక్ సెట్ లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజల సమ్మతితో గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామసభలు నిర్వహించు గ్రామపంచాయతీ సెక్రటరీలకు తగిన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో సంక్షేమ పథకాల పట్ల ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలన్నారు. గ్రామ సభలకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల పూర్తి జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని అన్నారు.చాలా సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డ్ దరఖాస్తులు, ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు గాను విడుదల చేసిన అర్హుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందుతుందని, జాబితాలో పేరు రాని అర్హుల వద్దనుండి దరఖాస్తులను తీసుకునేందుకు వీలుగా గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.

# ప్రజావాణి దరఖాస్తులను
# ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

2



# తుక్కుగూడ హెచ్ఎం రాములపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

## తెలంగాణలోని 23 ఉపాధ్యాయ సంఘాల పిలుపు



**గుండాల జనవరి 20 నవభూమి:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై డిసెంబర్ 23న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనపై జనవరి 12న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన హైదరాబాదులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని దాడులకు పాల్పడ్డ వారి పైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనగా జనవరి 20న, నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆళ్ళపల్లి మండలం టీచర్ లు హాజరైనారు. వివిధ సందర్భాల్లో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించడం జరిగింది. హెచ్ఎం కంబాలపల్లి రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లు ఈనెల 20న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్రంలోని 23 ఉపాధ్యాయ సంఘాలు పిలుపు ఇచ్చిన సందర్భంగా మండల విద్యాశాఖాధి కారి కొమరం శాంతారావు, ఏ టి ఏ రాష్ట్ర నాయకులు ముడిగ సమయ్య,

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు, యు టి ఎఫ్ మండల నాయకులు, పి ఆర్ టి యు మండల నాయకులు, ఉపాధ్యాయులు వీరన్న, బాలాజీ, వెంకటేశ్వర్లు, వీరన్న, కోటేశ్వరి, మండల విద్యా వనరుల సిబ్బంది సర్వేష్, గొగ్గల రామయ్య చైతన్య, పుట్ట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన వారికి రేషన్



# కార్డుఇవ్వాలి -న్యూ డెమోక్రసీ

**తిరుమలయపాలెం నవభూమి జనవరి 20-** ప్రజాపాలనలో దరఖాస్తు చేసినవారికి రేషన్ కార్డులు ఇవ్వాలి న్యూ డెమోక్రసీ పార్టీ తిరుమలాయపాలెం మండలంలో గారికి వినతి పత్రం అందజేశారు.. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ హస్నాబాద్ గ్రామ నాయకులు మాగి వెంకన్న మాట్లాడుతూ. తిరుమలాయపాలెం మండలంలో వివిధ గ్రామాలలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారికి రేషన్ కార్డులు ఇవ్వాలి పేద మధ్యతరగతి కుటుంబాలకి అన్యాయం జరగకుండా గత ప్రభుత్వంలో కూడా రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్నవారికి సమానమైన పద్ధతిలో రేషన్ కార్డ్స్ ఇవ్వాలి. పెళ్లి అయ్యి ఇద్దరు ముగ్గురు పిల్లలు ఉన్న వారికి ముందుగా ప్రాధాన్యత ఇచ్చి మొదటి విడతలో రేషన్ కార్డులు మంజూరు చెయ్యాలి ఈ కార్యక్రమంలో హస్నాబాద్ గ్రామ సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకులు మాగి లక్ష్మయ్య .. మాగి రాకేష్ . పసలాది . వినయ్

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం నవభూమి బ్యూరో, జనవరి 20:** ప్రజావాణి దరఖాస్తుల కు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ముదిగొండ మండలంలో క్రొత్తగా నియమించబడిన రేషన్ డీలర్లకు కార్డుల విభజన చేయగా, తమకు సంబంధించిన కార్డులకు సంబంధించి రేషన్ బియ్యం దూరం వెళ్ళితీసుకోవడం జరుగుతున్నట్లు, దీంతో ఇబ్బందిగా ఉందని, రేషన్ కార్డుల సమవిభజనకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, మట్కేపల్లి నామారం కు చెందిన చిలక సైదులు, తనకు గల సర్వే నెం. 371, 383, 386/ఇ, 387/ఇ2, 388/ఇ2, 293/ఏ, 297 లోని భూమికి విలువ ధ్రువీకరణ పత్రం ఇవ్వగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు తగుచర్యకు ఆదేశించారు. వేంసూరు మండలం వేంసూరు గ్రామం నుండి బింగి సత్యనారాయణ, తనకు సర్వే నెం. 103/1/10 లో గల భూమిని రెవెన్యూ అధికారులు పొరపాటున మరొకరి పేరున నమోదుచేసి, పాస్ పుస్తకం జారీచేసారని, విచారించి న్యాయం చేయాలని కోరగా, కల్లూరు ఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక ప్రకాష్ నగర్ నుండి ఓదెల వనిత, తాను దివ్యా%శీ%గురాలినని, తనకు రేషన్ కార్డ్, పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లె నుండి పొట్రూ భారతమ్మ, తన కుమారులు తన 3 ఎకరాల భూమి తీసుకొని, తనను చూడకుండా గెంటివేశారని, తన పొలం, తనకు ఇప్పించమని కోరగా, కల్లూరు ఆర్డీవో కు విచారించి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి ఎస్కె. రహీమ్, తాను పేదవాడినని, తనకు భార్య, ఇద్దరు పిల్లలు, కిరాయి ఇంటిలో అద్దె కట్టలేని పరిస్థితి ఉందని, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం కానీ ఇప్పించాలని కోరగా, నగరపాలక సంస్థ కమీషనర్ కు పరిశీలనకై ఫార్వార్డ్ చేశారు. కొనిజర్ల మండలం గోపవరం గ్రామం నుండి మార్కాపుడి సుమలత, తాను బి.టెక్. చదువుకొని, నిరుద్యోగిగా ఇంటి వద్ద ఉన్నట్లు, అవుట్ సోర్సింగ్ లో ఉపాధికై కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామం నుండి కొర్ర సీత, తనకు తల్లాడ మండలం గోపాల్ పేట లో గల సర్వే నెం. 241/ఈ/1 గల భూమిని ఆన్లైన్ లో ఎక్కించి, కొత్త పాస్ బుక్ మంజూరుకు కోరగా, అదనపు కలెక్టర్/ఆర్డీవో లకు తగుచర్యకై ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో జరిగే యువజన సంఘాల

# ఐక్యత సభను జయప్రదం చేయండి

**గుండాల జనవరి 20 నవభూమి:** ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) రెండు సంఘాలు ఈనెల 22వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వీలీనమవుతున్నాయని, ఈ సభకు యువకులు అధిక సంఖ్యలో హాజరై ఈ ఐక్యత సభను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్, జిల్లా ప్రధానకార్యదర్శి పర్శక రవి పిలుపునిచ్చారు. సోమవారం గుండాల మండల కేంద్రంలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశంలో మీరు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఫాసిజం పేరుతో దళితులు, మైనార్టీలు, క్రిస్టియన్స్, ఆదివాసీలపైన దాడులు ఎక్కువయ్యాయని, ముఖ్యంగా మధ్య భారతంలో ఆదివాసీలను అడవుల నుండి వెళ్లగొట్టి, ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న, ఖనిజాలను, అడవులను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి ప్రయత్నం చేస్తున్నారని, వీటిని ఎదిరించిన ఆదివాసీలను అనేకమందిని ఎన్కౌంటర్ పేరు పేరుతో హత్యగావించారని ఆరోపించారు. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరంరెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల ముందు ప్రధానినరేంద్ర మోడీ వాగ్దానం చేశారు. ఈ వాగ్దానాన్ని అమలు చేయకపోగా అనేక ప్రభుత్వ రంగ సంస్థలలను ప్రైవేట్ పరం ప్రైవేట్పురం చేసి ఈ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులను




బజార్ కి ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. వెంటనే వెంటనే అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా అధ్యక్షులు చింత నరసింహారావు, జిల్లా సహాయ కార్యదర్శి నోముల బాను చందర్, వాంకుడోత్ మోతిలాల్, అర్ ఉపేందర్, అట్టికం శేఖర్, తాటి రమేష్, ఎనగంటి లాజర్, కల్తి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

# శాలివాహన పవర్ ప్లాంట్ గేటు ఎదుట కార్మికుల రిలే నిరాహారదీక్ష

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని పవర్ ప్లాంట్ గేటు ఎదుట సోమవారం కార్మికులు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. అనంతరం శాలివాహన పవర్ ప్లాంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ కార్మిక సంఘం నాయకులు మాట్లాడారు. శాలివాహన పవర్ ప్లాంట్ మూసివేసి గత 26 నెలలు గడుస్తున్న యాజమాన్యం కార్మికుల రావాల్సిన బెనిఫీట్స్ చెల్లించడంలేదని మండిపడ్డారు. తమకు రావలసిన బకాయిలు చెల్లించే వరకు కంపెనీకి సంబంధించిన భూములను ఎవరు కొనవద్దని రియల్ ఎస్టేట్ వ్యాపారులను కోరారు. పవర్ ప్లాంట్ యజమాని స్పందించి ఈనెల చివరి వరకు కార్మికులకు రావాల్సినవి చెల్లించాలని, లేని పక్షంలో కంపెనీకి సంబంధించిన భూములలో గుడిసెలు వేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు కుంటాల



శంకర్, ప్రధాన కార్యదర్శి నిమ్మరాజుల సత్యం, ఉపాధ్యక్షులు సగ్గుర్తి ఆనందరావు, గెల్లు ఎల్లయ్య, కార్మికులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**ములకలపల్లి జనవరి 20 నవభూమి:** ములకలపల్లి మండల పరిధిలో ముత్యాలంపాడు గ్రామంలో మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు తాటి ప్రవీణ్ వివాహ వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, తాటి పోతు రాజు, అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు

## శివాలయంలో అన్నదాన వితరణ





**అన్నపురెడ్డిపల్లి జనవరి 20 నవభూమి:** శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో మూడవ సోమవారం పురస్కరించుకొని ఆలయంలో విశేషంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ధూప సేవ నాగ హారతి కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఆలయంలో నిర్వహించబడింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఆలయంలో తిరువూరు గ్రామస్తులు నున్న నరసింహారావు కుటుంబీకులు వారందరూ కలిసి ఇట్టి అన్నదానాన్ని ఆలయంలో భక్తులకు సమర్పించి ఉన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీ మారగాని శ్రీనివాసరావు, రమేష్, రాంబాబు భక్తులు పాల్గొని స్వామివారి మహా ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులై ఉన్నారు

## గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి

**(1 వ పేజీ తరువాయి)** ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా మరియు మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను కూడా గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. చిట్ట చివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తుల వివరాలను, గ్రామసభ తీర్మానాలను నిర్దేశిత పట్టిక ద్వారా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఏవో రమాదేవి, వ్యవసాయ శాఖ ఏడి లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జోరుగా ప్రచారం చేస్తున్న ఐఎన్‌టియుసి

■ గెలుపు దిశలో ఐఎన్‌టియుసి





**బూర్గంపాడు జనవరి 20 నవభూమి:** ఈనెల 31న జరగనున్న ఐటీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో భాగంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు శుక్రవారం నుండి ఇంటింటికి ఐఎన్టీయూసీ అనే కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా తాళ్లగోమ్మూరు, కోయగూడెం, ముత్యాలమ్మ పేట, సారపాక, రెడ్డిపాలెం పంచాయతీలలో ఉన్నటువంటి కార్మిక సోదరులందరికీ 13వ వేతన ఒప్పందంలో జరిగిన నష్టాలు వివరిస్తూ ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు గెలిస్తే చేసేటటువంటి ముఖ్యమైన ఆరు గ్యారెంటీలను కార్మికులకు వివరిస్తూ ముందుకు సాగుతుంది. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల అధ్యక్ష కార్యదర్శులు గొనె రామారావు, యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇంటింటికి ఐఎన్టీయూసీ కార్యక్రమం ఎంతో విజయవంతంగా ముందుకు సాగుతుందని కార్మికుల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని బూర్గంపాడు బంజార లక్ష్మీపురం గ్రామాల్లో కూడా నిర్వహించ తలపెట్టామన్నారు ఈనెల 31న జరగబోయే ఎన్నికల్లో ఐఎన్టీయూసీ మిత్రపక్షాలు భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని టిఎన్టియుసి చేసిన 13వ వేతనం ఒప్పందం ఫాస్పెక్టివ్ డేట్ చేశారన్నారు ప్యాకేజ్ విషయంలో మైనస్ ఒప్పందం చేశారని ప్రమోషన్ పాలసీ లేక కొన్ని వందల మంది కార్మికులు నష్టపోయారన్నారు. ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు గెలిచిన తర్వాత కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం కార్మికులందరికీ ఆమోదయోగ్యమైన వేతన ఒప్పందం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# యశోద ఫౌండేషన్ సేవా సమితి మొదటి వార్షికోత్సవం

■ అన్నదానం, బియ్యం పంపిణి

■ పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు





**భద్రాచలం జనవరి 20 నవభూమి ప్రతినిధి:** స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవ సమితి కార్యాలయం నందు మొదటి వార్షికోత్సవం సందర్భంగా వికలాంగులకు వృద్ధులకు పేదలకు బియ్యం పంపిణీ, అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మనసున్న మహారాజు, పేదల పెద్దదిక్కు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ముందుగా పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు 55వ పుట్టినరోజు, సేవా సమితి మొదటి వారి కోసం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి వికలాంగులకు వృద్ధులకు పేదలకు బియ్యం పంపిణీ, అన్నదానం చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమానికి కొమ్మ గిరి వెంకటేశ్వర్లు సభా అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాట్లాడుతూ పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి వికలాంగులకు పేదలకు చేస్తున్న సేవ అభినందనీయమని, పేదల కోసం సేవాసమితి చేస్తున్న సేవలు కష్టంతో కూడుకున్నవని, కష్టాన్ని కూడా సంతోషంగా అందరికీ తమకున్న దాంట్లో పంచిపెట్టడం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. సేవా సమితి చేస్తున్నటువంటి ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమాకాంత్ వెంకట్ రెడ్డి జిందా రాజీవ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా, కొప్పుల తిరుపతి, కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి, అన్నదాత అప్పనదాసు బాబు, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, మర్మం చిట్టిబాబు మారం ఈశ్వర్ రెడ్డి, జాన్ కుమార్, కోట ప్రభాకర్, కుమార్, రమాదేవి, కొమ్మ గిరి నిహాల్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతపై అవగాహన ప్రమాదాలకు నివారణ






**జూలురుపాడు,జనవరి 20 ( నవభూమి ప్రతినిధి )** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల తో కలిసి ప్రధాన రహదారిపై ప్రదర్శన నిర్వహించారు. వాహన దారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్థానిక యస్ ఐ బాదావత్ రవి మాట్లాడుతూ రోడ్డు పై వాహనాలలో ప్రయాణించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు.ద్వి చక్ర వాహనం పై వెళుతున్నప్పుడు హెల్మెట్, కారు లో ప్రయాణిస్తున్నప్పుడు సీటు బెల్ట్ తప్పని సరిగా ధరించాలని,కూడళ్లలో యూ టర్న్,ఓవర్ టేక్ సందర్భంలో అప్రమత్తత తో వ్యవహరించాలని తద్వారా ప్రమాదాల నివారణకు మార్గం సుగమ మౌతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించుట ద్వారా తన పై ఆధారపడిన కుటుంబ సభ్యులకు జీవిత భద్రత కల్పించిన వారమౌతమని అన్నారు. ఈ కార్య క్రమంలో పోలీసు సిబ్బంది తో పాటు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తప్పెట లక్ష్మీ నరసయ్య,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు రాములుపై జరిగిన దాడిని ఖండించండి:దోషులను శిక్షించండి



**తిరుమలాయపాలెం నవభూమి జనవరి 20–** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై జరిగిన దాడిని నిరసిస్తూ విద్యా పరిరక్షణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తిరుమలయపాలెం మండలంలో వివిధ పాఠశాలలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు రాములు పై దాడి చేసిన దోషులను వెంటనే శిక్షించాలని, ఉపాధ్యాయులు పాఠశాలలో ప్రశాంతంగా పనిచేసేందుకు తగిన భద్రత ప్రభుత్వం కల్పించాలని మండలంలోని ఉపాధ్యాయ సంఘాలు టి పి టి ఎఫ్ యూటీఎఫ్ పిఆర్టియు మండల బాధ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఉపాధ్యాయులపై దాడి జరగడం అమానుష చర్యని వీటిని పునరావతం కాకుండా చూడాలని ఆయన అన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి విజయ కుమారి, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసయ్య, యుటిఎఫ్ మండల అధ్యక్షులు కేశ్యా, టి పి టి ఎఫ్ మండల కార్యదర్శి వీరబాబు, యుటిఎఫ్ మండల బాధ్యులు ధన మూర్తి, లక్ష్మి , పాఠశాల ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ రెడ్డి ,హన్మంతు, నరేందర్, రఘుబాబు, విజయలక్ష్మి, గోపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై గ్రామసభలు



**ఎర్రుపాలెం, నవభూమి, జనవరి 20 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రభుత్వ పథకాలపై మంగళవారం, బుధవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలు నిర్వహించ నున్నట్లు తాసిల్దార్ మన్నె ఉషా శారద తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసారైతు భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలపై గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయనున్నట్లు ఆమె తెలిపారు.ఈ అంశాముల పై 21వ తేది మంగళవారం నుండి 22 తేదీ బుధవారం వరకు మండలంలో అన్ని గ్రామ పంచాయతిల వారీగా గ్రామ సభలు నిర్వహించ బడతాయని మండల ప్రజలు అందరు హాజరై పైన తెల్పిన అంశములపై దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా తహసీల్దారు ఉషా శారద పేర్కొన్నారు.

# మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో, 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**కొత్తగూడెం జనవరి 20 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల (కొత్తగూడెం )లో ఐదవ వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎంఏ ఫర్హీన్ బేగం కోరారు. ఎస్టీ – 3,ఎస్సీ –5, ఓసి –2, బిసి – 10, మిగతావి ముస్లిం మైనార్టీ విద్యార్థులకు కేటాయించినట్లు తెలిపారు. కొత్తగూడెం పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పాఠశాల సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 7780772024, 9701493451, 8499030387 సంప్రదించాలన్నారు

# ప్రమాద బీమా జీవితాలకు ధీమా: డీఎస్పీ అబ్దుల్ రెహమాన్





**కొత్తగూడెం జనవరి 20 నవభూమి ప్రతినిధి:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఆటో యజమానులకు, డ్రైవర్లకు జీరో బ్యాలెన్స్ అకౌంటు..ప్రమాద భీమా ఇన్సూరెన్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సీఐ లు ట్రాఫిక్ పోలీసులు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ... తెలంగాణలో ఎక్కడలేని విధంగా కొత్తగూడెంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆటో యజమానులకు డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలతో పాటు, ఇన్సూరెన్స్ పాలసీ గురించి,కుటుంబ సభ్యులకు భరోసా గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఎస్ బీ ఐ ద్వారా జీరో బ్యాలెన్స్ అకౌంట్ లు ఓపెన్ చేసుకునేందుకు అవకాశం కల్పించిందని, కేవలం 20 రూపాయలు జీరో బ్యాలెన్స్ అకౌంట్ తో రెండు లక్షలు భీమా ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం పీఎం సురక్ష భీమా యోజన, జీవన జ్యోతి ద్వారా ప్రమాద భీమా రెండు లక్షల రిస్క్ కవరేజ్ సంవత్సరం పాటు ఉండేలా 436 రూపాయలు ప్రీమియం చెల్లించాలని, తక్కువ మొత్తంలో ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా సంవత్సరం మొత్తం రిస్క్ కవరేజ్ ఉంటుందని, దీంతో కుటుంబానికి భరోసా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఇది ఎంతో అవసరం, ఉపయోగ పడుతుందని, వర్షం వచ్చినప్పుడు ఇల్లు కట్టుకోవడం కంటే రక్షణ కోసం ముందే ఇల్లు కట్టుకుంటారు, అదేవిధంగా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

- కాంగ్రెస్ ప్రభుత్వంలో నాలుగుగోడలమధ్య తీసుకునే నిర్ణయాలు ఉండవు
- ప్రజల ఆమోదంతోనే లబ్ధిదారుల ఎంపిక





**అశ్వారావుపేట రూరల్ జనవరి 20 నవభూమి:** అశ్వారావుపేట మండలం మొద్దులమడ కోయరంగాపురం గ్రామపంచాయతీలకు 40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతులమీదుగా ప్రారంభోత్సవం చేసి గ్రామపంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. మొద్దులమడ గ్రామస్తులతో సమావేశం నిర్వహించి ఈ నెల 26 నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే నాలుగు పథకాలు గురించి వారికి వివరించారు. అలాగే విద్యా, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఎటువంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్, మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఏరియా హాస్పటల్ శానిటేషన్

# కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

- ఎంబి నర్సారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర్
- సిఐటియు ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో రాహుల్‌కి వినతి పత్రం



**భద్రాచలం జనవరి 20 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ మరియు పేషెంట్ కేర్ సెక్యూరిటీ ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సుమారు 100 మంది కార్మికుల కు గత ఐదు నెలలు గా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సోమవారం ఐటిడిఏ ప్రజా దర్బార్ లో పీవో రాహుల్ కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అనేకమార్లు సూపర్నెంట్, డి సి హెచ్, పిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం రోజున అలాగే సంక్రాంతి పండగ సందర్భంగా కూడా వేతనాలు లేక కనీసం పిల్లలకు బట్టలు కొనుక్కొని పండగ జరుపుకునే పరిస్థితి లేకపోయినదని అన్నారు. కార్మికులు పండగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి కాంట్రాక్టర్ కల్పించారని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొప్పలు చెబుతూ అన్ని సమస్యలకు మేము పరిష్కారం చేస్తామని అందరి బకాయిలకు మేము డబ్బులు చెల్లిస్తామని బూటకపు వాగ్దానాలు చేస్తూ కార్మికులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కార్మికుల వేతనాలు మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో జరిగే పరిణామాలకి ప్రభుత్వం మరియు అధికారుల బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్మికుల వినతి పత్రాన్ని స్వీకరించిన ఐటిడిఏ పిఓ బి రాహుల్ మాట్లాడుతూ కార్మికుల వేతనాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రస్తుత కాంట్రాక్టు ఏజెన్సీని రద్దుచేసి త్వరలోనే కొత్త వారిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే దీర్ఘకాలిక సమ్మె చేపడతామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, హాస్పిటల్ యూనియన్ కార్మికులు రమ, వెంకటరమణ, కుమారి, సరిత, మెహబూబ్, రమణ, కుమారి లు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను చెల్లించండి




**జూలూరుపాడు, జనవరి 20 (నవభూమి ప్రతినిధి)** పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లుల తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ధర్నా ను ఉద్దేశించి ఏఐటీయూసీ మండల కార్యదర్శి చాంద్ పాషా మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలని కోడిగుడ్లకు మార్కెట్‌లో గుడ్డు ధర ఎనిమిది రూపాయలు వుంటే ప్రభుత్వం ఐదు రూపాయలే చెల్లిస్తుందని దీనితో మధ్యాహ్నం భోజన కార్మికులు నష్ట పోతున్నారని అన్నారు. నెలసరి వేతనాలు అందక బిల్లులు సకాలంలో రాక అప్పులతో ఏజెన్సీలు నిర్వాహకులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నెలకు కనీస వేతనం పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ లక్ష్మి, గడల మంగమ్మ, సత్యవతి, రజిని,పద్మ, సుశీల, రాణి, సుభద్ర, నిర్మల, లలిత తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి: సిపిఐ



**జూలూరుపాడు, జనవరి 20 (నవభూమి ప్రతినిధి)** ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాల అమలు కు ముహూర్తం పెట్టింది. రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు,రేషన్ కార్డుల పథకాలకు సంబంధించి సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు గ్రామ సభలను అధికారులు నిర్వహిస్తున్నారు. ఈ పథకాలలో నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ( సి పి ఐ ) ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గ్రామసభల్లో నిజమైన అర్హుల ఎంపిక జరగకుంటే గ్రామ సభలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకే దక్కాలని, ఆ విధంగా అధికారులు, ఇందిరమ్మ కమిటీలు కృషి చేయాలని కోరారు. అనంతరం తహసిల్దార్ స్వాతి బిందు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్ మీరా,ఎల్లంకి మధు, చాంద్ పాషా,గుడిమెట్ల సీతయ్య,యాస రోశయ్య, సూర్యం, రాజేశ్వరరావు, చిమట ముత్తయ్య పొన్నెకంటి వెంకటేశ్వర్లు,వల్లమల్ల సామేలు, బడుగు వీరస్వామి, పత్తిపాటి మహేష్,కొండా హనుమంతరావు పాల్గొన్నారు.

# ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

**గార్ల, నవభూమి, జనవరి 20:** గార్ల మండలం బుద్ధారం తండా సమీపంలోని ఫ్లైఓవర్ వంతెన క్రింద నిషేధిత పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపు లోకి తీసుకున్నట్లు గార్ల ఎస్ ఐ షేక్ రియాజ్ పాష తెలిపారు. తమ పోలీస్ పెట్రోలింగ్ టీం పెట్రోలింగ్ చేస్తుండగా అందిన సమాచారం మేరకు దాడి చెయ్యగా గుగులోతు రమేష్, బానోతు పాండు కుమార్, భూక్యా సంతులాల్, వాంకుడోతు సురేష్, వాంకుడోతు సురేందర్, వాంకుడోతు సంతోష్ పట్టు పడ్డారన్నారు. వీరి నుంచి ఆరు వేల 360 రూపాయల నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**ఎర్రుపాలెం,నవభూమి,జనవరి 20:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న నేటికీ రైతులందరికీ రైతు రుణమాఫీ చేయలేదని ఎటువంటి షరతులు లేకుండా అప్పు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ,రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని తెలిపి అనంతరం రైతులతో కలిసి ప్రజావాణిలో తాసిల్దార్ మన్నె ఉషాశారద కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని అయ్యవారి గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం 10 గ్రామపంచాయతీల పరిధిలోగల 12 గ్రామాలకు విస్తరించి ఉందని తెలిపారు. మొదటి విడతలో రుణం పొంది ఉన్న రైతులకు 99 లక్షల 50వేల 739 రూపాయలు అసలు తోపాటు వడ్డీ ఐదు లక్షల 3వేల 793 రూపాయలు వడ్డీ కాగా రైతులకు ఖాతాలలో వడ్డీ మాత్రమే జమ చేశారని తెలిపారు. రెండో విడత,మూడవ విడతలో కూడా రైతులందరికీ రుణమాఫీ కాలేదని తెలిపారు. రైతులందరికీ రుణమాఫీ కాలేదని అధికారులను ప్రశ్నిస్తే సాంకేతిక లోపం వలన రైతులకు వడ్డీ మాత్రమే జమ



అయిందని తెలిపారని అన్నారు.ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి తీసుకొని వెళ్ళగా లోపాలను సరిచేసి రైతులందరికీ రుణమాఫీ అందేలాగా చూస్తానని చెప్పిన మంత్రి నేటికీ రుణ మాఫీ చేయలేదన్నారు. రాష్ట్ర,జిల్లా,మండల స్థాయిలో రైతులందరికీ షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు గామాసు జోగయ్య,నాగులవంచ వెంకటరామయ్య, దూదిగం బసవయ్య, నూతక్కి అప్పారావు,కోటి సుబ్బారెడ్డి,షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ
- అర్హులెవరు ఆందోళన పడవద్దు
- సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం నవభూమి బ్యూరో, జనవరి 20 :** అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, స్థానిక 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వే లో తీసుకుంటున్న సమాచారం, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటికి సంబంధించి దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్ ద్వారా పూర్తి పారదర్శకంగా సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు, విడతలుగా అర్హులైన ప్రతిఒక్కరికి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. వివిధ శాఖల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఇచ్చిన మైనింగ్ లీజులు, లే అవుట్ అనుమతులు, ఇటుకబట్టీల, మట్టి తోలకం, నాలా కన్వర్షన్ తదితర అనుమతుల క్రాస్ చెక్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో తమ పేరు లేదని, తమ వద్దకు సర్వే కు రాలేదని ఆందోళన వద్దని, ఇటువంటి వారు గ్రామ/వార్డు సభల్లో, ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేయాలని ఆయన అన్నారు. ఇట్టి దరఖాస్తుల పరిశీలన చేసి, అర్హులకు లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. గ్రామ సభల్లో సర్వే ప్రకారం లబ్ధిదారుల ప్రాథమిక జాబితా ప్రదర్శించడం జరుగుతుందని, అభ్యంతరాల స్వీకరణ, మిస్ అయిన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వార్డ్ ఆఫీసర్ అర్చన, అధికారులు, తదితరులు ఉన్నారు.





## వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి: ఎంవిఐ జనార్ధన్ రెడ్డి




**అశ్వారావుపేట టౌన్ జనవరి 20 నవభూమి:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవల్లో భాగంగా అశ్వరావుపేట రవాణా శాఖ చెక్ పోస్ట్ నందు డ్రైవర్లకు, వాహనదారులకు ఎంవిఐ జనార్ధన్ రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జనవరి 01 నుంచి 31 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రభుత్వం నిర్వహిస్తుందని ఇందులో భాగంగా ప్రతి ఒక్కరికీ రోడ్డు భద్రతా చర్యలు, నియమ నిబంధనలు పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రాత్రి వేళల్లో జరిగే ప్రమాదాల్లో వాహనాలకు రేడియం స్టిక్కర్ లేకపోవటం ఒక ప్రధాన కారణం అని, కాబట్టి ప్రతి వాహనానికి రేడియం స్టికర్ అతికించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు వీలు కలుగుతుంది అని, రాత్రి వేళల్లో ప్రయాణం చేసేటప్పుడు వాహనాలకు రేడియం స్టికర్ ఉంటే ఇతర వాహనాలు అప్రమత్తం అవుతాయని పేర్కొన్నారు. రేడియం స్టికర్ లేని పలు వాహనాలకు జనార్ధన్ రెడ్డి స్వయంగా తన సిబ్బందితో కలిసి స్టికర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ క్రాంతి కుమార్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నాయకుల పైరవీల రాజకీయ జోక్యాన్ని నివారించి గ్రామసభల్లో సంక్షేమ పథకాలు పేదలకు ఇవ్వాలి

### బిఆర్ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం నవభూమి జనవరి 20-** కాంగ్రెస్ పార్టీ నాయకుల పైరవీల రాజకీయ జోక్యాన్ని నివారించి పార్టీలకు అతీతంగా గ్రామసభలు నిర్వహించి గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి యొక్క లబ్ధిదారుని గుర్తించి పైరవీలకు తావు లేకుండా గ్రామ సభల్లో ప్రజల ముందు అక్కడికక్కడే పారదర్శకంగా మంజూరు చేసి సంక్షేమ పథకాలు ప్రజలకు ఇవ్వాలని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 21 22 23 తేదీలలో జరిగే గ్రామ సభల్లో మండల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొదలగు అన్ని సంక్షేమ పథకాలు అదేవిధంగా చూడాలని ఆయన కోరారు

## అడవిలో విద్యుత్ తీగలు అమర్చితే చట్టపరమైన చర్యలు:ఎస్సై కే. శ్వేత

### ఇద్దరు అనుమానితుల బైండోవర్

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి జనవరి20 (నవభూమి):** భీమారం అడవి ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చితే చట్టపరమైన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై కే.శ్వేత అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ... అటవీశాఖ అధికారుల ఫిర్యాదు మేరకు అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చిన నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు అనుమానితులు చెవుల రవి,ఎర్రమళ్ళ వెంకటేష్ ల ను సోమవారం తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు వారు తెలిపారు. ఎవరైనా అడవి జంతువులను హతమార్చే ఉద్దేశంతో విద్యుత్ తీగలు అమర్చినట్లు అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వారు హెచ్చరించారు.

## వినూత్న ప్రయోగంతో సాయి వెంకటరత్నం

**బూర్గంపాడు జనవరి 20 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామంలో మేడగం అంకిరెడ్డి కూతురు సాయి వెంకటరత్నం చేసిన ప్రయత్నం ప్రపంచంలో చిన్న ప్రయత్నం ఒక పెద్ద అగ్ని ప్రమాదాన్ని ఆపే ప్రయత్నం. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు నీళ్ల ద్వారా ప్రమాదాలు జరగకుండా ఆపవచ్చు అదేవిధంగా పట్టణాలలో సిటీలలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ ఇంజన్ వచ్చే సమయానికి మంటలు ఎలా ఆర్పాలి అనే ప్రయత్నంతో మీ ముందుకు వచ్చిన సాయి వెంకటరత్నం ప్రమాదాలు రకరకాలుగా వస్తున్నాయి. భవిష్యత్తులో కూడా రావచ్చు రాకపోవచ్చు ప్రస్తుతానికి కూడా ప్రమాదాలు ఏదో ఒకటి జరుగుతూనే ఉన్నాయి. మేజర్ గా వచ్చే ప్రమాదాలు వచ్చేసి మూడు రకాలు నీటి ప్రమాదం, భూ ప్రమాదం, ఫైర్ ప్రమాదం ,ఈ మూడు చాలా చాలా డేంజర్ ఫైర్ ప్రమాదం వచ్చినప్పుడు ఫైర్ వాళ్ళు చాలా కంట్రోల్ చేస్తారు వాటర్ తో ఫైర్ ఇంజన్స్ తో కంట్రోల్ చేసినప్పుడు చాలా చాలా కంట్రోల్ అవుతుంది. అదేకాక వాటర్ లో మనకి హైడ్రోజన్ ఉండడం వలన చాలా టెంపరేచర్స్ హై అయినప్పుడు హైడ్రోజన్ కూడా ప్రమాదంగా మారే అవకాశాలు ఉన్నాయి. అదే వాటర్ లో బురద మట్టి కలపడం వలన బురద వాటర్ తో చాలావరకు 100 శాతం ఫైర్ అనేది ఆగిపోతుంది. ఆ బురద వాటర్ లో కలపడం వలన అగ్ని ప్రమాదాన్ని నివారించవచ్చు, ఎప్పుడైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఇప్పుడు నేను లైవ్ లో చూపిస్తాను. ఎలా చేయాలి అనేది ఆ విధంగా మీరు కూడా ప్రమాదాలు వచ్చినప్పుడు చేయండి ఉపయోగపడుతుంది. 100 శాతంగా ఏ ప్రమాదం నుంచైనా తొలగించవచ్చు ఎగ్జాంపుల్ గా అగ్ని ప్రమాదం జరిగేటప్పుడు హెలికాప్టర్ నుంచి పైనుంచి కింద ప్రమాదం జరుగుతుంటే పైన హెలికాప్టర్ నుంచి వాటర్ రిలీజ్ చేస్తారు కానీ అవి పక్కకి తొలగిపోతూ ఉంటాయి. వాటర్ డ్రాప్స్ లో మనము ఈ బురద వాటర్ అనేది పోయడం వలన హెలికాప్టర్ ద్వారా నుంచి కరెక్ట్ గా బరువుకి గాలికి అటు ఇటు పోకుండా వాటర్ కరెక్ట్ గా మంట మీద పడిపోతాయి. మనం ఫైర్ మొత్తం తొలగించే అవకాశం 100 శాతం తొలగించవచ్చు. ఈ విధంగా మనం ఎక్కడ పడాలి అనుకుంటామో అక్కడే పడతాయి. దీన్ని వాటర్ కు సంబంధించిన ప్రమాదాలన్నీ తొలగించవచ్చు. ఈ ఐడియా అనేసి మా నాన్న కు వచ్చిందని అది నాకు చెప్పారు. నేను వీడియో ద్వారా మీకు కూడా ఈ సమాచారాన్ని అందిస్తున్నాను. అమెరికాలోని లాస్ యాంగిల్స్ చాలా ఇప్పుడు ఇబ్బంది అన్న విషయం మనందరికీ తెలుసు, అక్కడ కూడా ఈ ఇన్ఫర్మేషన్ ని పాస్ చేయండి ఈ అద్భుతమైన ఐడియా చాలా అవసరపడుతుంది. ఈ మ్యాటర్ ని ఎమర్జెన్సీగా అమలు చేయండి ఇలా చేస్తే ఏ హాని ఉండదు. పక్షులకు కానీ జంతువులకు కానీ ఏ హాని ఉండదు. ఫ్యూచర్లో చాలా చాలా యూస్ అవుతుంది ఈ రెండు కర్ర పుల్లలు ఇది ఏమీ లేకుండా నార్మల్గా ఉన్న కట్టపుల్ల, ఇది బురద వాటర్ పోశాను దీనిమీద ఇప్పుడు మీకు మంట



పెడితే ఏది కాలుతుంది ఏది కావట్లేదు అని చూపిస్తాను. నార్మల్ గా ఈ వాటర్ లేకుండా బూడిద లేకుండా కర్ర మీద పోశాను ప్లస్ వాటర్ తో బురద వాటర్తో ఉన్న బురదతో ఉన్న కర్రపుల్ల మీద పోశాను ఏది ఫైర్ అవుతుంది ఏది ఫైర్ అవ్వట్లేదు అనేసి చూపిస్తా. కిరోసిన్ తీసుకున్న నార్మల్గా ఈ వాటర్ లేకుండా బురద లేకుండా కర్ర మీద పోశాను. ను వాటర్ తో బుడద వాటర్తో ఉన్న బురదతో ఉన్న కర్రపుల్ల మీద పోశాను ఏది ఫైర్ అవుతుంది ఏది ఫైర్ అవ్వట్లేదు చూపిస్తా ఇది కిరోసిన్ పోసినది ఇలా ఫైర్ అవుతుంది. ఇది బురద నీళ్లతో ఉన్నది. ఎంత పెట్టినా సరే ఫైర్ అవ్వట్లేదు మీరే చూడండి లైఫ్ లో చూపిస్తున్న ఇది నార్మల్ గా ఉన్నది ఇలా బురద వాటర్ లో మన పక్కనే వెళుతున్నాను ఇది ఏమాత్రం ఫైర్ అవ్వట్లేదు. అద్భుతమైన ఐడియా మీరు కూడా అవసరం అనుకున్నప్పుడు ఉపయోగించుకోండి

## బహుజన్ సమాజ్ పార్టీలో 10 కుటుంబాలు చేరిక

**చర్ల జనవరి 24 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల బి.ఎస్.పి పార్టీ మండల కమిటీ ఆద్వర్యంలో పార్టీలో చేరికల కార్యక్రమం నిర్వహణ సందర్భంగా ఈ వ్యాఖ్య లు చేశారు.చర్ల మండల ప్రదాన కార్యదర్శి కొండా కౌషిక్ ఆద్వర్యంలో చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందినా పది కుటుంబాలు బహుజన్ సమాజ్ పార్టీ లో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆలోచనలు నెరవేర్చడానికి బహుజన్ సమాజ్ పార్టీ మాయావతి గారి ఆద్వర్యంలో కృషిచేస్తోందని,బహుజనులకు జనాభా ప్రాతిపదికన విధ్యా,ఉద్యోగ,ఉపాది,రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు కల్పించేందుకు రాజకీయ అధికారం అవసరం అవుతుందని, అందుకు ఎస్సీ, బిసి,ఎస్టీ,మత మైనారిటీ వర్గాలు ఐక్యంగా బిఎస్పీ ని రాజకీయంగా బలపర్చేందుకు పార్టీ లోకిరావాలనిఆహ్వానించారు.బహుజనులు రాజకీయ అధికారంలో వాటా పొందితేనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ



సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ తదితర బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు

## అక్రమ గ్రావెల్‌ను అరికట్టాలని వినతి

**చర్ల జనవరి 20 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సోమవారం నాడు గ్రీవెన్స్ డే లో చర్ల తాసిల్దారు కి జీఎస్ పి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పత్రిక విలేకరులకు విడుదల చేస్తూ గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ 5 షెడ్యూల్ అమలులో ఉన్న ఎల్ టి ఆర్ 1/59, 1/70 చట్టం, పేసా చట్టం ఉన్న చర్ల ఏజెన్సీలో అక్రమంగా విచ్చలవిడిగా ఇసుక మట్టి కంకర్ గ్రావెల్స్ రాత్రి పగలు తేడా లేకుండా అక్రమదారులు టాక్టర్లతో తరలిస్తూ అధిక రేట్లకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు గానీ పోలీసు డిపార్ట్మెంట్ గాని అక్రమ దారుల ఆగడాలపై దృష్టి సారించి ప్రభుత్వమునకు ఆదాయం వచ్చే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో చర్ల తాసిల్దారుగా పనిచేసిన ఈ నాగేశ్వరరావు అక్రమ



దారుల గుండెల్లో రైళ్లు పరుగులు పెట్టించారని ఆయన ఆయాములో ఏ ఒక్క అక్రమ దారుడు ఇసుక గాని మట్టి గానీ గ్రావెల్ గాని తరలించాలంటేనే భయపడే వారిని కానీ ఇప్పుడు ఆభయం లేకుండా పోయిందని అన్నారు. ఇకనైనా రెవెన్యూ మైనింగ్ పోలీస్ డిపార్ట్మెంట్లు వారుచట్ట విరుద్ధంగా ఆక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాసిల్దార్ని కలిసిన వారిలో స్టూడెంట్ ఆర్గనైజేషన్ జేఏసీ రాష్ట్ర నాయకులు ఇర్ప ప్రకాష్ మండల జీఎస్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ బెండబోయిన మురళి పాల్గొన్నారు

## స్నేహితుని పాడె మోసి.. అంతిమ వీడ్కోలు పలికిన, మాజీ మంత్రి సంభాని.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర





**కొత్తగూడెం జనవరి 20 నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ప్రాణ స్నేహితుడు,ఆయన వద్ద ఓఎస్డిగా పని చేసిన విష్ణుమూర్తి ఆదివారం గుండెపోటుతో కన్నుమూశారు. సోమవారం ఆయన పార్థీవ దేహాన్ని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్,రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో. తమ ఆత్మీయ మిత్రుడి అంతిమ యాత్రలో పాడె మోసి తుది వీడ్కోలు పలికారు. ఈ అంతిమ యాత్రలో కొత్తగూడెంకు చెందిన సహచరులతో పాటు. హైకోర్టు న్యాయవాది చెరుకూరి శేషగిరిరావు, కాల్వ దేవదాసు, గోనెల గాంధీ, రాంగోపాల్ పాల్గొన్నారు

## సాగు చేస్తున్న ప్రతిరైతుకు రైతు భరోసా ఇవ్వాలి

### ప్రజావాణిలో సీపీఐ(ఎం) వినతి

**కారేపల్లి, నవభూమి, జనవరి 20:** పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం కారేపల్లి ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. గిరిజనేతరులు, గిరిజనులు భూమి పట్టాబుక్, హక్కుపత్రాలు లేకుండానే వందలాది ఎకరాలలో పంటలు సాగు చేస్తున్నారని వారికి బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు అందటం లేదని వినతిలో తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు మాట్లాడుతూ భూమి ఉండి పాస్ బుక్‌లు, హక్కు పత్రాలు లేని రైతుల వివరాలు సర్వే చేసి వారికి రైతు భరోసా ఇవ్వటం న్యాయమన్నారు. పోడు సాగు చేస్తున్న పేదలకు హక్కు కల్పిస్తామని ప్రభుత్వం గిరిజన గిరిజనేతర పేదల పోడును సర్వే చేసిందన్నారు. దాని ఆధారంగా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలని కోరారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.గ్రామసభలలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులను పారదర్శకంగా ఎంపిక జరిగేలా చర్యలు తీసుకోవాలి అధికారులను కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, రేగళ్ల మంగయ్య తదితరలు పాల్గొన్నారు.



## కబ్జాలతో కుంచించుకు పోతున్న ఖానాపురం చెరువుని రక్షించండి

■ అధికారులకు సిపిఎం వినతి



**ఖమ్మం నవభూమి జనవరి 20:** ఖానాపురం చెరువు చుట్టూ ఉన్న ప్రాంతం మరియు చెరువుకి వెళ్లడానికి ఇల్లెందు మెయిన్ రోడ్ నుంచి డొంక రోడ్డు చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డు క్రమేపి ఆక్రమణలకు గురవుతున్నదని, ఈ ఆక్రమణల వలన రాను రాను చెరువు కుంచించుకు పోతున్నదని అడిగే వారు లేక కబ్జాదారులు ఇష్టారీతిగా చెరువు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, ఇదంతా గతంలో ఉన్న మరియు ప్రస్తుత అధికార పార్టీ నాయకుల అండదండలతో, అధికార బలంతో జరుగుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు, తక్షణమే అధికారులు స్పందించి ఖానాపురం చెరువును కబ్జాదారుల నుండి రక్షించి చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డును ఫార్మేషన్ చేయాలని, ఇల్లందు మెయిన్ రోడ్డు నుండి చెరువు కట్టకు వెళ్లే దారిని కూడా రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం ఖానాపురం హవేలీ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఖానాపురం చెరువును, కబ్జాకు గురైన స్థలాలను పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ గతంలో ఈ చెరువు నుండి నీటిని వ్యవసాయ భూములకు వాడుకునే వారని క్రమేపి ఖమ్మం నగరం విస్తరణలో భాగంగా ఖానాపురం గ్రామం కూడా విస్తరించి చిన్నచిన్న కాలనీలు, ప్రాంతాలుగా విస్తరించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్నటువంటి మురికి నీటితోపాటు పైన ఉన్న పాండురంగాపురం, జయనగర్ డ్రైనేజీ వాటర్ అంతా చెరువులోకి వదలటం వల్ల చెరువులో నీరు కూడా కలుషితమై చేపలు పట్టుకునే బెస్త వారికి కూడా ఇబ్బందికరంగా తయారైందని, అలాగే చెరువు అలుగు వద్ద రంధ్రం పడి నీరు వృధాగా కిందకు పోతుందని వృధాగా పోయే నీటిని ఆగేవిధంగా చర్యలు చేపట్టాలని, ఈ సమస్యలపై ఖమ్మం కమిషనర్ గారు చొరవ తీసుకొని చెరువు నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు, లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, ఎస్ నవీన్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, మండల నాయకులు జట్ల ఆనందరావు, నల్లమల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి, గడిపల్లి వెంకటేశ్వరరావు, స్థానికులు రామాచారి, వాకధాని శ్రీహరి, బుడిగ శ్రీను, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## భీమారం ప్రెస్‌క్లబ్‌లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

■ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీకాంత్‌ని ఘనంగా సన్మానించిన సభ్యులు





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి జనవరి 20 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో సోమవారం ప్రజా శంఖారావం నూతన క్యాలెండర్ (2025) ను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకమని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తాయని అన్నారు. పత్రికలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా పని చేస్తాయన్నారు. పత్రికలు ప్రజల పక్షం ఉంటూ ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకై పత్రికలు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు పోగుల మల్లేష్, ఉపాధ్యక్షుడు కాసిపేట రవి, కోశాధికారి నంది శివకుమార్, జనరల్ సెక్రెటరీ గొల్లపల్లి మహేష్, జాయింట్ సెక్రెటరీ నూతి నాగరాజు, కార్యవర్గ సభ్యులు మంత్రి గజానంద్, నాంపల్లి చంద్రశేఖర్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు

# కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

■ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి జనవరి 20 (నవభూమి):** రాయపర్తి మండలంలోని ఎక్యా తండా గ్రామంలో దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ధరావత్ గోపి అనే వ్యక్తి కరెంట్ షాక్ వల్ల ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు సంఘటన స్థలానికి చేరుకుని గోపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోపి మృతితో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం తక్షన ఆర్థిక సహాయం అందజేశారు.. వారి బాధను పంచుకుంటూ, ఎలాంటి సహాయం అవసరమైనా అందజేయడానికి తనవంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలతో మాట్లాడి, కరెంట్ ప్రమాదాలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకొని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే గారి వెంట.. స్థానిక మండల నాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు, ఉన్నారు

## కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌ను అభినందించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్రా



**ఖమ్మంనగరం, నవభూమి, జనవరి 20:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ లను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్రా వెంకట వీరయ్య లు అభినందించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో జరిగిన కార్పొరేటర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఎస్.కె. మక్బూల్ కు పార్టీ నియామకపు లేఖని అందచేశారు. ఈ సందర్భంగా కర్నాటి కృష్ణ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లో తనకు ఫ్లోర్ లీడర్‌గా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తామన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, కల్లూరు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, పట్టణ నాయకులు రుద్రగాని ఉపేందర్, మాటేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన వారికే సంక్షేమ పథకాలు

### దళారులను నమ్మి మోసపోకండి

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం జనవరి 20 నవభూమి ప్రతినిధి:** అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని లబ్ధిదారులెవరు కూడ మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజాప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ఇంకొన్ని పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని నాగా సీతారాములు హామీ ఇచ్చారు. ఇప్పటికే జరిగిన ఇందిరమ్మ కమిటీల సర్వే ఆధారంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయించడం జరుగుతుందని, 21 నుండి 24 వరకు జరిగే వార్డు సభలో ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అమలు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ తరుణంలో సంక్షేమ పథకాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా దళారులు మిమ్మల్ని మభ్యపెట్టాలని చూస్తే వారి గురించి అధికారులకు, పోలీసులకు తెలియచేయాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎలాంటి అవినీతి అక్రమాలు, వివక్ష లేకుండా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన అన్నారు

## కెనాల్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**చేగుంట జనవరి 21 నవభూమి-** దుబ్బాక నియోజకవర్గంలోని పెండింగ్లో ఉన్న కెనాల్ పనులను త్వరగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులు త్వరగా పూర్తిచేసి కెనాల్ కాల్వ ద్వారా నీటిని రైతులకు అందజేయాలని కాంటాక్టతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.మిరుదొడ్డి కెనాల్ పనులు పూర్తయితే చేగుంట మండలానికి రైతులకు కెనాల్ ద్వారా త్వరగా నీటిని అందచేయాలని కోరారు.

## బీఆర్‌యస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు

### శ్రీనివాసరావు-స్వప్న దంపతులకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**ఎర్రుపాలెం, నవభూమి, జనవరి 20 :**ఎర్రుపాలెం సహకార సంఘం అధ్యక్షుడు మూల్పూరి శ్రీనివాసరావు బీ.ఆర్.యస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మూల్పూరి శ్రీనివాసరావు ఆయనస తీమణి జమలాపురం గ్రామం మాజీ సర్పంచ్ స్వప్న లకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగాఆహ్వానించారు. బలమైన క్యాడర్ కలిగిన నాయకులు మూల్పూరి శ్రీనివాసరావు తనదైన శైలిలో రాజకీయాల్లో రాణిస్తున్నాడు.గడిచిన ఐదేళ్ల కాలంలో ఆయన కుటుంబం నుండి తన సతీమణిని జమాలాపురం గ్రామ సర్పంచ్ గా, సోదరుడి సతీమణి శైలజ ను జమాలాపురం గ్రామ ఎంపీటీసీ గా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.అలానే మూల్పూరి శ్రీనివాసరావు ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికై అయ్యారు.మూల్పూరి శ్రీనివాసరావు చెప్పిందే వేదంగా భావించే,ఆయన తో ఇప్పటివరకు నడిచిన యూత్ అనుచరగణం గ్రామస్తులు పెద్ద ఎత్తున భట్టి విక్రమార్క నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## జ్యోతి వికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా మహాసభ

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి జనవరి 20 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలో మహిళ మహాసభ కార్యక్రమంలో భాగంగా జ్యోతి వికాస సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళ మహా సభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సుమ హాస్పిటల్ డాక్టర్ ఎస్ ఆర్ లిమా మాట్లాడుతూ. అనాథ పిల్లల జన్మదిన వేడుకలను జరిపారు. ప్రతి ఏడాది చదువులో గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించిన 17 మంది విద్యార్తినిలను ఎంపిక చేసి 50 వేల రూపాయలను పురస్కారంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎమ్మి, సునీత, రాజేశ్వరి, వసంత, శిరీష, జ్యోతి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## మారెడ్డి వెంకటనరసయ్య చిత్రపటానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నేతలు





**ఖమ్మంనగరం, నవభూమి, జనవరి20:** మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి వెంకటనరసయ్య పెద్దఖర్మకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజు హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మారెడ్డి వెంకటనరసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, బాణాల వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాసరావు, పెంట్యాల పుల్లయ్య, కల్లూరు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ పాల్గొన్నారు

## లంబాడీల ఐక్యత కోసమే 'లైవ్'..!

### లైవ్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా భరత్ చౌహాన్ నియామకం

### లంబాడి జాతి అభివృద్ధి కోసం పాటుపడతానని వెల్లడి, రాష్ట్ర బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు డా" రాజ్ కుమార్ జాదవ్‌కు కృతజ్ఞతలు

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** లంబాడి ప్రజల జాతి ఐక్యమత్యం, అభివృద్ధి కోసమే లంబాడీల ఐక్యవేదిక (లైవ్) నిరంతరం కృషి చేస్తుందని నూతనంగా ఎన్నికైన లైవ్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి భరత్ చౌహాన్ అభిప్రాయపడ్డారు. సోమవారం తన అపాయింట్మెంట్ లెటర్ ను మీడియాకు విడుదల చేస్తూ మాట్లాడారు. ఇప్పటికీ అనేక ప్రాంతాలలో లంబాడి ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, జాతి ఉనికి కోసం, రాజకీయ హక్కుల కోసం పోరాడుతామని స్పష్టం చేశారు. లైవ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ నాయకత్వంలో ప్రతి జిల్లాలో, ప్రతి మండలాల్లో, ప్రతి నియోజకవర్గాలలో లైవ్ విభాగాలు ఎన్నిక కావడం జరుగుతుందని, తన ఆధ్వర్యంలో కూడా లైవ్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనకి అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ తదితరులకు భరత్ చౌహాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తమ ఆధ్వర్యంలో లంబాడీ యువతను మేల్కొలిపి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## అయ్యప్ప మొబైల్ షాప్‌ను ప్రారంభించిన పూస మదు

**రాయపర్తి జనవరి 20 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలో సన్నూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కోలా శ్రీకాంత్ నూతనంగా అయ్యప్ప మొబైల్ షాప్ ను ప్రారంభించగా, శ్రీకాంత్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన. రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, అశోక్,తదితరులు పాల్గొన్నారు